# ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా బీఆర్ఎస్

- కరోనా సమయంలో ఆదుకున్నది సీఎం కేసీఆరే
- ప్రైవేట్ విద్యా సంస్థల సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 26 : ప్రైవేట్ విద్యా సంస్థల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే ఉంటుందని ఆ విద్యా సంస్థల ఐక్యవేదిక నిర్వాహకులు స్పష్టం చేశారు. నల్లగొండ ఎన్ఆర్ఎస్ గార్డెన్స్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయులను కరోనా కష్టకాలంతో ఆదుకున్నది సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. వారికి రూ.2వేలు, ఉచిత బియ్యం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే అర్హులైన ఉపాధ్యాయులు, సిబ్బందికి రాబోయే కాలంలో ఆరోగ్య శ్రీహెల్త్‌కార్డులు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రైవేటే విద్యా సంస్థలు తనకు మద్దతు తెలుపడంతో సిబ్బంది, యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐక్య విద్యా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలన్నారు. నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిద్దామన్నారు. అనంతరం భూపాల్‌రెడ్డికి మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ట్రస్మా రాష్ట్ర నేత, ఐక్య విద్యా సంస్థల నేత యా నాల ప్రభాకర్‌రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కార్యదర్శి తలకోల పురుషోత్తం రెడ్డి, కేజీ టూ పీజీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాల యజమాన్యాల వ్యవహర్తలు, ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు సామాల వెం కటేశ్వర్లు, చందా శ్రీను, జీవీ రావు, ఎండీ అజీజ్, సునీల్‌కుమార్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అలీ, బక్క నర్సింహ, లీగల్ సెల్ సలహాదారులు కె.జవర్‌లాల్, టీపీటీఎఫ్ ప్రతినిధులు ముదుమూర్తి, సంజీవరెడ్డి ఉపాధ్యాయులు హాజరయ్యారు.


పాల్గొన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది

# విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిదీప్తి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి

రామగిరి, నవంబర్ 26 : విద్యార్థినులు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ సమీపంలోని గిరిజన బాలికల వసతి గృహంలో ఆదివారం నే షనల్ లా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ ముసాయిదా పై విద్యార్థులు చైతన్యం కావాలన్నారు. అనంతరం విద్యార్థులతో న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఓ లక్ష్మారెడ్డి, హెచ్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి, లీగల్ సర్వీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ మూడో వారంలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

రామగిరి, నవంబర్ 26: రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి హైదరాబాద్ , జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ మూడో వారంలో జిల్లా స్థాయి సైన్స్, గణితం అండ్ పర్యావరణ ఎగ్జిబిషన్, ఇన్‌స్పైర్ –మనక్ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనలో ప్రధాన అంశం – 'సమాజం కోసం సైన్స్ అండ్ టెక్నాలజి' వీటిలో ఉప అంశాలు 1. ఆరోగ్యం 2. జీవితం (పర్యావరణానికి జీవన శైలి) 3. వ్యవసాయం 4. సమాచారం అండ్ రవాణా 5. కంప్యూటేషనల్ థింకింగ్‌లో ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు. అలాగే డీఈడీ, బీఈడీ విద్యార్థుల నుంచి, ఉపాధ్యాయుల నుంచి నూతన ఆవిష్కరణలతో కూడిన బోధన సామగ్రిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతినిగాని 98485 78845 సంప్రదించాలన్నారు.

# గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం


నల్లగొండ రూరల్ : చందనపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


నల్లగొండ రూరల్, నవంబర్ 26 : బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు దాసరి రవి, ఉప్పల మురళి, ఐతగోని విజయ్, గాదె రాజశేఖర్‌రెడ్డి, శివాజీ, భీమనపల్లి నగేశ్, మామిడి లింగస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు నర్సింహ, మణెమ్మ, రమాదేవి, రవీందర్‌రెడ్డి, పందిరి సరితాజానారెడ్డి, బోధనపు సరస్వతీవెంకట్‌రెడ్డి, ఉపేంద్రచారి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలం పర్వతగిరిలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు మర్రి రేణుక ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో భూపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు రామకృష్ణ,మాజీ చైర్మన్ యాదగిరి, యూత్ అధ్యక్షులు నాగరాజు, మామిడాల శిరీష, నర్సింగ్ వనిత పాల్గొన్నారు. అలాగే కనగల్ మండలం జీఎడవల్లి గ్రామానికి చెందిన ఆంజనేయ, అయ్యప్ప మాలధారులు భూపాల్‌రెడ్డి గెలువాలని జీయెడవెల్లి నుంచి దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్వేశిపురంలో ఎమ్మెల్యే కంచర్ల గెలవాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములుపోలోజు వెంకటచారి, చామల చక్రవర్తి, కొండల్, శివ, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, నాయకులు వాకిటి యాదగిరి ఉన్నారు.

తిప్పర్తి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి మద్దతుగా సిలార్‌మియాగూడెంలో సర్పంచ్ యర్రమాద కవితా నరేందర్‌రెడ్డి, అంతయ్య గూడెంలో సర్పంచ్ సిరిగిరి పద్మావెంకట్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి భూపాల్‌రెడ్డి గెలిపిం చాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు జీడిపల్లి వెంకట్‌రెడ్డి, యర్రమాద నరేందర్‌రెడ్డి, కట్టా సూర్యప్రకాశ్‌రెడ్డి, లొడంగి గోవర్ధన్ పాల్గొన్నారు.


కనగల్ మండలం పర్వతగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు రేణుక


తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ యర్రమాద కవితానరేందర్‌రెడ్డి





కార్యక్రమంలో పాల్గొన్న వైఆర్పీ ట్రస్ట్ చైర్మన్ రవి ప్రసాద్

## పేద విద్యార్థులకు వైఆర్పీ ట్రస్ట్ చేయూత

రామగిరి, నవంబర్ 26 : నల్లగొండ పట్టణంలోని నిరుపేద విద్యార్థులకు వైఆర్పీ ట్రస్ట్ వ్యవస్థాపకులు యెలిశాల రవిప్రసాద్ చేయూత అందించారు. 8 మంది విద్యార్థులకు రూ. 2,19,750 చెక్కులను అందజేశారు. అలాగే టీటీడీ ప్రాంతీయ అభివృద్ధి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి నల్లగొండకు రావడంతో ఆయనను ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు బీఆర్ఎస్ నాయకుడు యమా దయాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నకిరేకల్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నకిరేకల్ మండలం పాలెం, అర్థవారిగూడెంలలో సర్పంచ్ ఏకుల కవితావిజయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు తేజ్‌కుమార్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు. కల్మెర, మునుకుంట్ల, కట్టంగూర్, అంబేద్కర్‌నగర్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు మేకల రమేష్, మేడి రాములు, మునుగోటి ఉత్తరయ్య, మేకల చినఇద్దయ్య, మాతంగి యాదయ్య, మేకల శివ, మేడి వెంకన్న పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని వెంకటేశ్వర్లబావిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి స్వా మి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఐకేపీ కేంద్రం వద్ద రైతులలకు నమూనా బ్యాలెట్ చూపించి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వట్టి నర్సిరెడ్డి, మురళి, కటికం శ్రీనివాస్ రెడ్డి, వరికుప్పల చంద్రయ్య, రమేశ్, పర్వతం బుచ్చయ్య, ప్రభు, ఉపేందర్ పాల్గొన్నారు.

కేతేపల్లి : గుడివాడ గ్రామంలో సర్పంచ్ కట్ట శ్రవణ్‌కుమార్ ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


నార్కట్‌పల్లి : వెంకటేశ్వర్ల బావి ఐకేపీ కేంద్రం వద్ద నమూనా బ్యాలెట్ చూపించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నకిరేకల్ : పాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు